# పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

**• విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

బడంగ్‌పేట, అక్టోబర్16 : పేద, మధ్యతరగతి ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం బీఆర్ఎస్ ఒక్కటేనని విద్యాశాఖ మంత్రి పీ. సబితాఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అడవిరెడ్డి గార్డెన్స్‌లో గ్రీన్‌జోన్, ఓపెన్‌జోన్ తొలగింపు ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కాలనీ వాసులు మంత్రిని ఘనంగా సత్కరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని గ్రామాలకు గుది బండగా మారిన 111 జీవో, బడంగ్‌పేటలో ఉన్న గ్రీన్‌జోన్, ఓపెన్ జోన్ సమస్యను పరిష్కరించి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చినట్లు చెప్పారు. దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించిన సీఎం కేసీఆర్ గొప్ప మానవతా వాది అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఆయనకు ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, బీఆర్ఎస్ రామిడి రాంరెడ్డి, ఎస్. వెంకట్‌రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దశల వారీగా అభివృద్ధి పనులు



సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ హసన్ షా

పహాడీషరీఫ్, అక్టోబర్ 16 : 1వ వార్డులో దశల వారీగా అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు కౌన్సిలర్ హసన్ షా తెలిపారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధి 1వ వార్డు బారామల్గీ కాలనీలో రూ. 92 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాధి, కమిషనర్ వసంత సహకారంతో ఇప్పటివరకు వార్డులో 2.5 కోట్లతో డ్రైనేజీ, సీసీ రోడ్లు పూర్తి చేయించానన్నారు. త్వరలోనే సీసీ రోడ్డును పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆయన పేర్కొన్నారు.

## గాయత్రిదేవిగా ప్రత్యంగిరాదేవి



కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు అమ్మవారి ప్రసాదం, జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ సెక్రటరీ శ్రీనివాస్

ఆర్కేపురం/మహేశ్వరం, అక్టోబర్ 16 : ఆర్కేపురం డివిజన్‌లోని శ్రీ ప్రత్యంగిరాదేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం అమ్మవారు శ్రీ గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ ఎమ్మెల్యేకు అమ్మవారి ప్రసాదంతో పాటు జ్ఞాపికను అందజేశారు. వందలాది మంది మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. విట్టలశర్మ, సువర్ణలత, ప్రవీణ్ కుమార్‌శర్మ, సాయికుమార్‌శర్మ, అరుణ, హేమ, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

### బాలత్రిపురసుందరి దేవిగా రాజరాజేశ్వరిదేవి

దేవీనవరాత్రోత్సవాలలో భాగంగా సోమవారం మహేశ్వరంలోని శివగంగ ఆలయంలో అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజల అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, ఎంపీటీసీ సుదర్శన్‌యాదవ్, పాలక మండలి సభ్యులు చంద్రయ్య ముదిరాజ్, యాదమ్మ, బాల్‌రాజ్, మహేందర్, ఈవో మురళీకృష్ణ పాల్గొన్నారు.



## అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

**• మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువత**



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, అక్టోబర్ 16 : మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదిస్తే.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని తెలిపారు. సోమవారం రాత్రి సరూర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేటలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి సబితారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడంలో భాగంగా స్కైవేలు, ఫ్లైఓవర్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. నగరం నుంచి కందుకూరు వరకు మెట్రో రైల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని రూ.1200 కోట్ల వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ మహేశ్వరంలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇంటూరి అంకిరెడ్డి, రాఘవేంద్రగుప్తా, సుదర్శన్ ముదిరాజ్, రణధీర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ అడ్రస్ గల్లంతు ఖాయం



సుదర్శన్‌రెడ్డి, ఇతర నాయకులకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జయేందర్ ముదిరాజ్

కందుకూరు, అక్టోబర్ 16 : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల అడ్రస్ గల్లంతు ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు సురుసాని సుదర్శన్‌రెడ్డి, కందుకూరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గాదె రామక్రిష్ణా,కొమ్మగాల్ల శివరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల శేఖర్, మల్లేశ్, హరికిషన్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి జయేందర్ ముదిరాజ్ బీఆర్ఎస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటేశ్, విఘ్నేశ్వర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, ఎగ్గిడి గణేశ్, వెంకట్‌రెడ్డి, జంగయ్య, రాములు, దేవేందర్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ఇంటింటికీ తీసుకెళ్లాలి



ఆకులమైలారంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

కందుకూరు, అక్టోబర్ 16 : రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని ఆకుల మైలారం గ్రామంలో మార్కెట్ చైర్మన్ సురేందర్‌రెడ్డి సర్పంచ్ గొరిగె కళమ్మతో కలిసి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పెద్దమ తండాల్లో పార్టీ నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షుడు లచ్చానాయక్‌తో కలిసి జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి గెలుపునకు



పెద్దమ్మతండాలో మాట్లాడుతున్న జడ్పీటీసీ జంగారెడ్డి

కృషి చేయాలని కోరారు. ప్రతిపక్ష నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జీ. లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచ్‌లు కళమ్మారాజు, ఉమన్‌నాయక్, ఎంపీటీసీలు లలితకుమార్, రాములు, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు క్రిష్ణారాంభూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఉప సర్పంచ్ రాంరెడ్డి, కుర్మ సంఘం అధ్యక్షుడు అచ్చన పాండు, మాజీ ఎంపీటీసీ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

## నందూనాయక్ సేవలు మరువలేనివి

**• మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్తా**



కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సన్మానిస్తున్న ఉప్పల వెంకటేశ్‌గుప్తా, నందూనాయక్

ఆర్కేపురం, అక్టోబర్ 16: లాభాపేక్ష లేకుండా 550 మంది అభ్యర్థులకు పోలీస్ ఉద్యోగాలు రావడానికి కృషి చేసిన నందూ నాయక్ సేవలు అభినందనీయమని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్తా అన్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, నందూ ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 550 మంది అభ్యర్థులను వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్తా, అకాడమీ చైర్మన్ నందూనాయక్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1500 మంది విద్యార్థులకు గ్రౌండ్ ప్రాక్టీస్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి 550 మందికి ఉద్యోగాలు సాధించడానికి కృషి చేసిన నందూనాయక్ అభినందనీయుడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మలాశ్రీశైలంగౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింహా, సర్పంచ్‌లు గోపాల్‌నాయక్, హనుమానాయక్, ఎస్‌ఐ నవీన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే మంత్రిని గెలిపిస్తాయి ..

**• బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి**

కందుకూరు, అక్టోబర్ 16 : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలిపిస్తాయని బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి మంత్రి సబితాఇంద్రారెడ్డి విశేష కృషి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు మంత్రిపై ఆరోపణలు చేస్తున్నట్లు వివరించారు. మండలానికి మెడికల్ కళాశాలతో పాటు మెట్రో రైలు తీసుకవస్తున్నట్లు వివరించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఎన్నికలప్పుడు వచ్చే నాయకుల మాటలను నమ్మవద్దని ప్రజలను కోరారు.